# నవ్వితే నవ్వండి!



\- సేకరణ : వాసంతి మాఘుపు.

## జోక్!

**రాము** : శ్యామ్! క్రితం వారం నేనొక జోక్ విన్నాను. నీకు చెప్పానో లేదో నాకు గుర్తులేదు.

**శ్యామ్** : అవునా! అది నవ్వు వచ్చేదేనా?

**రాము** : అవును. కడుపుబ్బ నవ్వొచ్చింది.

**శ్యామ్** : అయితే నువ్వు నాకు చెప్పలేదు.

**రాము** : ??? ☹

## 'విలోమ'శక్తి

ఉష్ణశక్తి గురించి చెప్పబోతూ - ఒక అధ్యాపకుడు విద్యార్థులనుండి ప్రశ్నలద్వారా సమాధానములు రాబట్టాలని ప్రయత్నిస్తున్నాడు. (*విలోమము అనగా కుక్క.*)

**అధ్యాపకుడు** : స్టూడెంట్స్! మనమీరోజు ఒక క్రొత్త అంశాన్ని గురించి నేర్చుకుందాం! నేనడగబోయే ప్రశ్నలకి సమాధానములు చెప్పండి.

**విద్యార్థులు** : అలాగే సార్!

**అధ్యాపకుడు** : మీరిప్పుడు ఒక చిన్న గిన్నెతో వెన్నని తీసికొని, దానిని ఎండలో పెట్టారనుకోండి. అప్పుడు ఏమవుతుంది?

('వెన్న కరుగు తుంది' అని సమాధానమును ఊహించుకుంటూ, 'అది సూర్యుని నుండి వెలువడుతున్న ఉష్ణశక్తి వలన కరుగుతుంది' అని చెప్పాలని ఆలోచన)

**ఒక విద్యార్థి** : కుక్కలు ఈడ్చుకుపోతాయి.

**అధ్యాపకుడు** : ఊహించని సమాధానానికి నివ్వెరపోతూ, ముక్కుమీద వేలువేసుకోవడం ఆయన వంతు అయ్యింది. ??? ☹

## ప్యారాషూట్ విన్యాసాలు

**విజయ్** : (ప్యారాషూట్ పోటీలలో విజేతగా నిలిచి, చిరు దరహాసముతో నుండగా)

**పత్రికావిలేకరి** : ఈ ప్యారాషూట్ విన్యాసాలలో పాల్గొనాలనే ఆలోచన మీకు ఎలా వచ్చింది?

**విజయ్** : నేను ప్రయాణం చేస్తున్న నాలుగు ఇంజన్లున్న విమానములో మూడు పనిచెయ్యడం మానివేసినప్పుడు నాకీ ఆలోచన వచ్చింది.

**పత్రికావిలేకరి** : ☹

**క్రేష్ కోర్స్**

విమానములు నడపడం నేర్పే సంస్థకు ఒక వ్యక్తి వచ్చాడు.

**వ్యక్తి** : అయ్యా! నేను విమానం నడపడం నేర్చుకోవాలని అనుకుంటున్నాను.

**సంస్థ కార్యకర్త** : తప్పకుండా! మీరు ఈ దరఖాస్తు పత్రంలో వివరములు నింపండి.

**వ్యక్తి** : (దరఖాస్తు నింపుతూ ఉండగా - అతనికి ఆరు నెలలలో తర్ఫీదు, పన్నెండు నెలలలో తర్ఫీదు అని రెండు తరగతులు కనబడ్డాయి)

అయ్యా! నేను చాలా త్వరగా నేర్చుకోవాలి. కొన్ని రోజులలో లేదా గరిష్ఠంగా ఒక వారం రోజులలో నేర్చుకోవాలి.

**సంస్థ కార్యకర్త** : క్షమించండి! మేము ఎలాంటి క్రేష్ కోర్స్‌ని ప్రవేశపెట్టడంలేదు.

**వ్యక్తి** : 'క్రేష్ కోర్స్'! నాకు కూడా అలాంటి క్లాసు తీసుకోవాలని లేదు. ☹

**కాళ్ళలో ఖాళీ లేదు!**

రక్తప్రసరణ గురించి క్లాసులో పాఠం చెబుతున్నాడు ఒక ఉపాధ్యాయుడు.

**ఉపాధ్యాయుడు** : పిల్లలూ! నేనిప్పుడు శీర్షాసనము వేసినట్లైతే, రక్తం నా తలలోనికి ప్రసరించి, నా ముఖము ఎర్రబడుతుంది. అది మీకు తెలుసు.

**పిల్లలు** : అవును.

**ఉపాధ్యాయుడు** : నేను నా కాళ్ళపై నిలుచున్నప్పుడు, నా కాళ్ళలోనికి రక్త ప్రసరణ అదేవిధముగా ఎందుకు జరగదు? నా కాళ్ళు ఎందుకు ఎరుపెక్కవు?

**ఒక కొంటెవిద్యార్థి**: ఎందుకంటె ... ఎందుకంటె ... మీ కాళ్ళలో ఖాళీ లేదు కనుక!

**ఉపాధ్యాయుడు** : ఎట్లా? ☹

**'హా!'స్పిటల్!!**

**మొదటి బాలుడు** : మా నాన్నగారు చాలా సంవత్సరములుగా ఆసుపత్రిలోనే ఉన్నారు.

**రెండవ బాలుడు** : ఏమి? ఎందుకు? ఆయనకేమయింది?

**మొదటి బాలుడు** : ఏమీ కాలేదు. ఆయన డాక్టరు కదా! అందుకని.

**రెండవ బాలుడు** : ఆ( ☹

**స్ట్రాబెర్రీ ఫిల్లింగ్!**

**దంతవైద్యుడు** : మీ పంటికి ఏ ఫిల్లింగ్ కావాలని అనుకుంటున్నారు?

**పేషెంట్** : మీ దగ్గర స్ట్రాబెర్రీ ఉందా?

**దంతవైద్యుడు** : ☹

*ఈసారికి ఇంతే! మళ్ళీ వచ్చే సంచికలో మరికొన్ని!!*